
KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి


| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

గురువారం 16 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

# ముహూర్తం ఖరారు



- నియోజకవర్గాల పునర్విభజనకు రడీ
- నేడే పార్లమెంట్‌లో పునర్విభజన బిల్లు
- మూడురోజులు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్
- ఓటర్ల ప్రభావితం చేసేందుకే ఎన్‌డిఏ ఎత్తుగడ
- కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ఆరోపణలు
- 2026లోనే పునర్విభజన పూర్తి చేయాలని కేంద్రం




**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

పార్లమెంట్, రాష్ట్ర నియోజకవర్గాల పునర్విభజన బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టేందుకు ఎన్‌డిఏ సర్కార్ రంగం సిద్దంచేసింది. వీటి కోసమే నేటి నుంచి(గురువారం) మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసింది.. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఇప్పటికే అన్నీ పార్టీలకు ఎన్‌డిఏ సర్కార్ విజ్ఞప్తి చేసింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఎక్కడికి వెళ్ళిన మహిళా బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన గురించే ప్రస్తావించారు. పునర్విభజన కారణంగా దేశ వ్యాప్తంగా నియోజవర్గాల నైసర్గిక స్వరూపమే మారిపోనుంది. దేశంలో నియోజకవర్గాల పెంపుకు సంబంధించి గతంలోనే రాజ్యాంగ సవరణ జరిగింది. అయితే సమయాభావం, కొన్ని పార్టీల వ్యతిరేకత కారణంగా అప్పట్లో పునర్విభన జరగలేదు. అయితే 2026లో ఈ ప్రక్రియ తప్పని సరిగా జరుగుతుందని తెలిపిన నేపథ్యంలో 2026 పునర్విభన తప్పని సరైంది. 2026లో నియోజకవర్గాలను పునర్విభజన చేస్తామని అప్పట్లో కేంద్రం వెల్లడించిన నేపథ్యంలో 2026లో దేశ వ్యాప్తంగా నియోజకవర్గాలను పెంచాలని నిర్ణయం తీసుకుంది. అది కూడా 50 శాతం పెంచాలని నిర్ణయం తీసుకోవడం ఎవరికి లాభమో..నష్టమో అర్ధం కావడం లేదు. ఇందులో భాగంగా దేశంలోని అన్నీ ప్రాంతాలను సమతుల్యం చేయాలన్న భావనతో ఇప్పుడున్న నియోజకవర్గాలకు తోడు మరో 50 శాతం పెంచాలని భావిస్తోంది. ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశంలో ఎక్కడ ఎక్కువ,తక్కువ కాకుండా సమతుల్యం పాటించాలని కేంద్రం భావిస్తోంది. ఇప్పుడు 548 లోక్ స్ధానాలు 848 అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ 13, అసెంబ్లీ 87 స్ధానాలు అధనంగా పెరుగుతున్నాయి. - మిగతా వార్త 2లో



## పేదవారి ఆకలి తీరితేనే
# నిజమైన అభివృద్ధి

- అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు
- ఆహార భద్రత కోసమే ప్రజా ప్రభుత్వం కృషి
- గతంలో అన్నదానాన్ని అడ్డుకున్న గొడ్డలి పార్టీ
- ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 క్యాంటీన్ల ప్రారంభం
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్లు


మిగతా 2

# లోకేష్‌కు ప్రమోషన్..

- జాతీయ,రాష్ట్ర కమిటీలను వెల్లడించిన టిడిపి
- టిడిపి జాతీయ వర్కింగఅధ్యక్షులుగా లోకేష్
- మరో అడుగుదూరం సీఎం చైర్..!
- రాష్ట్ర అధ్యక్షునిగా మళ్ళీ పల్లా శ్రీనివాసరావుకే అవకాశం
- లోకేష్‌కు పదవి పట్ల టిడిపి శ్రేణుల్లో జోష్
- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న టిడిపి సీనియర్లు
- రాష్ట్ర కమిటీలో 122 మంది బీసీలకు స్థానం
- కమిటీలో అధిక శాతం యువ నాయకత్వం







**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీల మరో ముందడుగు వేసింది.మీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అనే సంకేతాన్ని స్పష్టంగా చెప్పింది. మరో అడుగు దూరంలోనే సిఎం పదవి ఎదురుచూస్తోంది.2029 ఎన్నికలే లక్ష్యంగా దేశ, రాష్ట్ర కమిటీని డిజైన్ చేసిన టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదనుగునంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే జాతీయ స్ధాయిలో లోకేస్‌ను ప్రమోట్ చేసుకుంటూ వస్తున్న చంద్రబాబు ఏకంగా లోకేష్‌కు జాతీయ వర్కింగ్ అధ్యక్షుని చేసి పూర్తి స్ధాయిలో ఇక నుంచి మీ భవిష్యత్తు నేత లోకేష్ అనే సంకేతాన్ని పార్టీ నాయకులు, శ్రేణులు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చారు.ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా భావిస్తున్న బీసీలకు కమిటీలో 185 మంది ఉంటే అందులో 122 మంది బడుగులు ఉన్నారు. వారిలో 77 మంది బీసీలు. అదే విధంగా మహిళలకు సైతం సముచిత స్ధానం కల్పించారు. ముఖ్యంగా లోకేష్‌కు ఉపయోగ పడే విధంగాయువ నాయకత్వంకు కమిటీలో ప్రాధాన్యత కల్పించారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా నాలెడ్జ్ ,హెచఆర్డీ కమిటీలు ఉన్నాయి.ఇదిఇలావుండగా, పార్టీ పొలిటికల్ బ్యూరోలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి.29 మంది సభ్యులు ఉన్న పొలిటికల్ బ్యూరోలో మండల స్ధాయి నేతలు తీసుకోవడం మంచి పరిణామంగా చెపుతున్నారు.పొలిట్ బ్యూరో లో మంగళగిరి క్లష్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల అధ్యక్షులరాలు గంట్యాడ శ్రీదేవిని నియమించడంతో పార్టీలో కష్టపడి చేసిన వారికి మండల స్థాయి నాయకులైనా పార్టీ ఉన్నత స్ధానానికి తీసుకెళుతుందన్న సంకేతం పార్టీ శ్రేణులకు ఇచ్చారు.

**2029 ఎన్నికలను లక్ష్యంగా పార్టీ కమిటీల కూర్పు:**

జెమిలీ ఎన్నికలపై ఇంకా క్లారిటీ రాని నేపథ్యంలో 2029 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీల కూర్పు జరిగినట్లుగా కనిపిస్తోంది.సీనియర్లను కొందరిని సలహాల వరకే పరిమితం చేసి యువకులకు ఎక్కువగా అవకాశం కల్పించినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా పార్టీ విధేయుడుగా పేరు పొందిన ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు మళ్ళీ అధ్యక్షునాగా కొనసాగిస్తున్నారు. అదే విధంగా ఎంపిగా ఉన్న నాయకులకు కమిటీలో ప్రాధాన్యత కల్పించారు. నర్సరావుపేట ఎంపి కృష్ణదేవరాయలుకు పొలిటబ్యూరో కో ఆప్షన్ సభ్యునిగా నియమించారు. అదేవిధంగా కొనకల్ల నారాయణ,రామ్మోహననాయుడు లాంటి పార్టీ విధేయులకు అవకాశం కల్పించారు.గతానికి భిన్నంగా కమిటీల కూర్పు కొత్త పుంతలు తొకింకందని చెప్పవచ్చు.

**సమగ్రంగా విశ్లేషించి కమిటీల కూర్పు:**

తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు నేత నారా లోకేష్ అన్న సంకేతాన్ని నేతలు, పార్టీ శ్రేణులు,ప్రజలకు సంకేతాలు ఇచ్చఇన చంద్రబాబు మరో అడుగు ముందుకు వేశారు. పార్టీ వర్కింగ్ అధ్యక్షులుగా లోకేష్‌కు అవకాశం ఇచ్చిన చంద్రబాబు ఆయనకు అనుగుణంగా పనిచేసి లీడర్లను కూడా ఆయన కమిటీలో వేశారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేత చేయడానికి అనేక వ్యూహాలు సిద్దం చేశారు. తెలంగాణాలో కేసిఆర్ చేసిన విధంగా కేటీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించ నేపథ్యంలో బీఆరఎస్‌లో కేటిఆర్ అన్నీ తానై చూసుకుంగున్నారు. అదే విధంగా ఆంధ్రలో కూడా చంద్రబాబుఅదే ఫార్ములా కొనసాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలావుండగా,రాష్ట్ర కమిటీలో బడుగులకు అధిక ప్రాధాన్య త కల్పించారు.185 మంది రాష్ట్ర కమిటీలో సుమారు 122 మంది బడుగులకు అవకాశం కల్పించారు.పార్టీకీ యువనాయకత్వం ఉండాలన్న భావనతో యువతను ఎక్కువగా తీసుకున్నారు.



# ఇంటర్ ఫలితాల్లో వివేకానంద ప్రభంజనం

**పల్నాడు , ఏప్రిల్ 15, (మనసులో మాట):** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో స్టేట్ లో అయిదవ ర్యాంక్ తో మరోసారి సత్తా చాటి, పెదకూరపాడు నియోజక వర్గ స్థాయిలో అగ్రగామిగా నిలిచి,విజయఢంకాను మోగించిన శ్రీ వివేకానంద విద్యార్థులు జి. యశస్విని -465/470 (హుస్సేన్ నగర్ ) షేక్ సైదు నాగూర్బీ -461/465(75త్యాళ్లూరు షేక్ మహమ్మద్ అనీస్ -460/470(లగడపాడు ) చింతా వెంకట పవన్ -460/470(జూపూడి ) బై . పి . సి . విభాగంలో మేడా వరలక్ష్మి -442/455( సిరిపురం ) మాయకుంట్ల చందన లహరి -436/455( సిరిపురం ) ఇంటర్ సెకండ్ ఇయర్ 970 కి పైగా - 10, 950 కి పైగా - 15, 900 కి పైగా - 25 జూనియర్ ఇంటర్ 460 కి పైగా - 4, 450 కి పైగా -10, 400 కి పైగా -30 సాధించారు. యాజమాన్యం తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# విట్ కాలేజీ విద్యార్థుల విజయ కేతనం



**పల్నాడు, ఏప్రిల్ 15,( మనసులో మాట):** బుధవారం విడుదలైన 2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో నరసరావుపేట విట్ జూనియర్ కాలేజీ మరోసారి విజయభేరి మ్రోగించింది. విట్ విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించారు.సిలబస్ మార్పులు ,ఎగ్జామ్ ప్యాటర్న్ మార్పులు వంటి సవాళ్ల మధ్య కూడా విద్యార్థులను సమర్ధవంతంగా తీర్చిదిద్దుతూ జిల్లా స్థాయిలో ప్రథమ ఫలితాలు సాధించి విట్ ప్రత్యేకంగా నిలిచింది. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 467/470 మార్కులతో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా బైపిసి విభాగంలో 451/455 మార్కులతో డిస్టిక్ ఫస్ట్ తో పాటు 450/455 మార్కులతో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.వీరితోపాటు ఎంపీసీలో 466 మార్కులతో 5 మంది విద్యార్థులు బైపిసి లో 450 కు పైగా మార్కులతో మరొక విద్యార్థి అద్భుత ఫలితాలను సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా విట్ కాలేజీ విద్యార్థులు తమ ప్రతి చాటుకున్నారు.ఎంపీసీ విభాగంలో 991/1000 మార్కులతో ఒక విద్యార్థి జిల్లా ఫస్ట్ తో అగ్రస్థానంలో నిలవగా 990 మార్కులతో నాలుగు నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.అలాగే బైపిసి విభాగంలో కూడా 990 మార్కులతో జిల్లా ఫస్ట్ సాధించారు. ఈ ఫలితాలు విట్ జూనియర్ కాలేజీ యొక్క నాణ్యమైన బోధనా ,క్రమబద్ధమైన అకాడమిక్ ప్లానింగ్ మరియు విద్యార్థుల కష్టపడి చదివే అలవాటు కలిసి సాధించిన విజయంగా యాజమాన్యం పేర్కొంది.బోర్డు టు ఐఐటి లక్ష్యంతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ ప్రతి విద్యార్థి విజయంలో భాగస్వామ్యం అవడం మా లక్ష్యం అని వెల్లడించారు.ఈ సందర్భంగా విద్యుత్తులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక మరియు ఆధ్యాత్మిక సిబ్బందికి యజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులను సన్మానించారు. డైరెక్టర్స్ సాంబశివరావు,డి.శ్రీనివాసరావు రంగారావు, రాజారెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొమ్మాలపాటి



**పల్నాడు, ఏప్రిల్ 15, (మనసులో మాట):** పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఏడుగురిని ఈ పదవికి ఎంపిక చేయగా, అందులో శ్రీధర్‌కు చోటు దక్కింది. గతంలో ఆయన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఆయన అనుభవాన్ని గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడంతో నేతలు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూన్నారు.

# బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం - వారి అభివృద్ధికి చేయిచేయి కలుపుదాం

## విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ




**తాడేపల్లి, ఏప్రిల్ 15, (మనసులో మాట):** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ విద్యా ఆద్వర్యంలో బుధవారం ఉదయం తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామ పంచాయతీ నందు గ్రామస్థాయి బాలలరక్షణ, పరిరక్షణా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిస్టర్ వసుంధర మాట్లాడుతూ బాలబాలికల రక్షణ,వారి అభివృద్ధి కోసం మేము 4 మండలాలలో పని చేస్తున్నాం అని ముఖ్యంగా ఆడపిల్లల భద్రత,రక్షణ వారి అభివృద్ధికోసం కోసం పని చేయుటలో మా సంస్థ ఎప్పుడు ముందుంటుందని తాడేపల్లి మండలంతో పాటు మంగళగిరి,పెదకాకాని, తుళ్ళూరు ఈ నాలుగు మండలాలలో కూడా మేము బాలల హక్కుల గురించి, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, వివరిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మాతో పాటు గ్రామ స్థాయిలో కూడా ఒక కమిటీ ఉంటే సమాజంలో ఆడపిల్లల పై జరిగే లైంగిక దాడులు,వేధింపుల నుండి రక్షించటానికి,ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు , చట్టాల గురించి అవగాహన కల్పించటానికి అనువుగా ఉంటుందని ముక్యంగా ఈ రోజులలో చిన్నపెద్దా తేడా లేకుండా తెలియకుండా అందరూ మోసగించబడుతూ ఆర్థికంగా నష్ట పోతున్నటువంటి సైబర్ దాడుల గురించి చైతన్యం కల్పిస్తూ ప్రజలందరిలో చైతన్యం కల్పిస్తున్నామని మన గ్రామంలో బాలలరక్షణ కమిటీ ఏర్పాటు చేయటం ఈ మంచి కార్యక్రమానికి మీరందరూ కలిసి రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తర్వాత గ్రామ సచివాలయం సెక్రటరీ జే.అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజ భవిష్యత్తు తరాల నిర్మాణ, రేపటితరం పౌరులైన బాలల అభివృద్ధి కోసం ఇలాంటి ఒక కమిటీ ఏర్పాటు చేయటం చాలా మంచి ఉద్దేశమని, ఇందులో ప్రభుత్వాన్ని కూడా కలుపుకొని పోవటం అనే ఆలోచన చాలామంచి విషయం అని మన గుండెమెడ గ్రామంలోని పిల్లల కోసం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ తోపాటు మనమందరం కలసి మొదట మంచి స్పర్శ ,చెడు స్పర్శ గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ల గురించి తెలియజేయాలని గ్రామాన్ని బాలల హింసా రహిత, బాలల స్నేహ గ్రామంగా తయారు చేయటానికి మనమందరం చేయి చేయి కలుపుదామని పిలుపునిచ్చారు. సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా నిర్లక్ష్యానికి,హింసకు,దోపిడికి గురయ్యేది పిల్లలే అటువంటి పిల్లల ప్రాథమిక హక్కులు పొందుకోలేక పోవటానికి ఉన్న ప్రతీ అడ్డంకి తొలగించాలని పిల్లలు తల్లిదండ్రులు వేసే ప్రతి అడుగూ క్షుణ్ణంగా గమనిస్తూ ఉంటారని పిల్లలకు మనం ఏది నేర్పిస్తే అదే పాటిస్తారని సమాజంలో పిల్లల పాత్ర సంక్లిష్టమైనది ఉంటోంది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పిల్లలు,యువత సమాజంలో చురుకైన భాగస్వాములుగా ఉండాలనే, తమ గొంతును వినిపించాలనే తమ కోరికను ప్రదర్శిస్తూనే ఉండాలనేదే మా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని సమాజ అభివృద్ధిలో పిల్లలే అత్యంత కీలకమైన వనరుగా ఉంటున్నారని వారి శ్రేయస్సు, అభివృద్ధి, విద్యకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది అని వాటి గురించి మనం తెలుసుకొని పిల్లలకు నేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం,హెల్త్ డిపార్ట్ మెంట్,గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ , సచివాలయం సిబ్బంది, స్థానిక ఆషా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ముహూర్తం ఖరారు

- మొదటి పేజీ తరువాయి అంటే 263 అసెంబ్లీ స్థానాలు, 38 లోక్ స్థానాలు పెరుగుతున్నాయి. 2004లో గెలిచిన కాంగ్రెస్ 2009 లో మళ్ళీ గెలవాలన్న భావనతో 2006 నుంచే పునర్విభన ప్రక్రియను మొదలు పెట్టింది. 2009లో తమకు అనుకూలంగా ఉన్న నియోజకవర్గాలను మార్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. మళ్ళీ రెండు దశాబ్దాల తరువాత జరుగుతోన్న పునర్విభజన ప్రక్రియ రాష్ట్రంలో మళ్ళీ జరుగుతోంది.ఇదిఇలావుండగా, అమరావతికి చట్టబద్ధత కోసం అన్నిపార్టీలు ఏకపై తీర్మాణం చేసిన నేపథ్యంలోనే మళ్ళీ పునర్విభనజపైన కూడా పార్లమెంట్ ఏకగ్రీవంగా చేయాలని భావిస్తున్నారు. దీనితో పాటుగా మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదం పొందే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటుంది.

**కేంద్ర ఎన్నికల కోడ్ ఉల్లగిస్తుందంటోన్న కాంగ్రెస్ :**

కావాలనే కేంద్రం ఈ నెల 16 వతేదీన మహిళా బిల్లు పెట్టాలని చూస్తుందని ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ ఆరోపిస్తుంది.కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఓటర్ల ప్రభావితం చేయాలన్న భావనతో ఎన్డిఏ కూటమి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెడుతుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. మహిళా బిల్లు ను ఆమోదింయాలని నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించాలని భావిస్తుంది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని చెపుతోంది. ఇది హేతు బద్ధమైన చర్య. దక్షణాది రాష్ట్రాలకు నష్ట జరిగే ప్రక్రియ అని భావిస్తోంది.ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలకు మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. ఇది జనాభా ప్రకారం తీసుకోవాలి అని కాంగ్రెస్ చెపుతోంది.

**ఆత్రుతగా ఎదురు చూస్తున్న ఔత్సాహికులు:**

పునర్విభజన బిల్లును కేంద్ర ఎప్పుడు పార్లమెంట్‌లో ప్రవేశ పెడుతుందా..అన్న ఉత్సకతతో ఉన్న పోటీ చేయాలనుకున్న ఔత్సాహికులకు కేంద్రం ఈ 16 న పార్లమెంట్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించగానే వారిలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. రాష్ట్రంతో ప్రధానంగా మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. సుమారు 87 అసెంబ్లీ సీట్లు,13 పార్లమెంట్ సీట్లు పురుగతున్నాయి. దీంతో మూడు పార్టీలకు కలిపి ఒక్కొక్క సీటుకు అనేక మంది పోటీచేయాలని ఉబలాట పడుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలతో పాటుగా అర్ధ,అంగ బలం ఉన్న నేతలను రంగంలోకి దించాలని పార్టీలు భావిస్తాయడంలో ఏ మాత్రం సందేహం లేదు. అదే విధంగా రిజర్వేషన్ ప్రాతికన ఎన్ని సీట్లు పెరగనున్నాయో అంచనా వేస్తున్నారు. మహిళలకు సుమారు 88 సీట్లు వెళ్ళే అవకాశం ఉంది. అయితే స్థానిక సంస్థలలో మహిళలను కేవలం సీటుకే పరిమితం చేసి భర్తలు ఏలుతుంటారు. కాని ఎమ్మెల్యేల విషయంలో కుదరదు. అసెంబ్లీలో వారే మాట్లాడాలి..ఇక్కడ భర్తలకు అవకాశం లేదు. కాబట్టి బాగా చదువుకున్న వారినే భరిలోకి దించాల్సిన అవసరం ఉంది.

# పేదవారి ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

**పల్నాడు, ఏప్రిల్ 15, (మనసులో మాట):** పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించినట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృథా అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ధరణికోటలో ఏర్పాటు చేసిన రూరల్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. లబ్దిదారులతో ముచ్చటిస్తూ అన్న క్యాంటీన్‌లోనే సీఎం ఆహారాన్ని తీసుకున్నారు. అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ... “కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడానికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయం అని ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయల కిలో బియ్యం నుంచి నేటి అన్నా క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2024లో అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ముందుగా పట్టణ ప్రాంతాల్లో అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ఇవాల్టి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే పట్టణాల్లో 204, గ్రామాల్లో 65 కలిపి ఈ సంఖ్య 269కి పెరిగింది. త్వరలో మరో 5 క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయని“ సీఎం స్పష్టం చేశారు.

**అక్షయ పాత్రకు అభినందనలు**

“అన్న క్యాంటీన్లకు నిరంతరం ఆహార సరఫరా చేస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్‌ను అభినందిస్తున్నాను. 25 ఏళ్లుగా ఈ ఫౌండేషన్ 500 కోట్ల భోజనాలను సరఫరా చేసింది. అన్న క్యాంటీన్లలో రూ.5కే అందిస్తున్న భోజనం పేద వాళ్లు, ఆటోడ్రైవర్లు, ముఠా కార్మికులు, కూలీలకు ఆసరాగా నిలుస్తోంది. పేదవాళ్లకు వచ్చే కొద్దిపాటి డబ్బులతో బయట హోటల్‌లో తినడం ఆర్థికంగా ఎంత భారమో నాకు తెలుసు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో వారి డబ్బు ఆదా అయ్యి ఇతర అవసరాలకు ఉపయోగపడుతుంది. అన్నక్యాంటీన్లలో సరఫరా చేసే భోజనానికి రుచి, శుభ్రత, నాణ్యతకే ప్రథమ ప్రాధాన్యం. ఉదయం అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజనాలతో మూడు పూటలా ఆకలి తీర్చుకునే అవకాశం కల్పించాం. ఒక్కో అన్నా క్యాంటీన్‌లో రోజుకు సగటున 1,013 మంది ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీని నిర్వహణ కోసం రూ.26,250 ఖర్చు అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. దీనికోసం రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతోంది. ఇప్పుడు కొత్తగా పెట్టిన 62 గ్రామీణ అన్న కాంటీన్లలో ఆహార సబ్సిడీకి రోజుకు మరో రూ.18 లక్షలు, ఏడాదికి రూ.58 కోట్లు అవుతుంది. కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్ల వ్యయం అయ్యింది. గడచిన 21 నెలల్లో అన్నక్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ సబ్సిడీ కోసం రూ.243 కోట్ల మేర ఖర్చు చేశాం“ అని ముఖ్యమంత్రి అన్నారు.

పేదల పొట్టగొట్టిన గత పాలకులు

“గత పాలకులు ఆకలి తీర్చే అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీన్లపైనా దాడులు చేశారు. పేదల కడుపు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా అన్నదానం చేస్తుంటే దానిలో మట్టి పోసి, దాడులు చేసి అడ్డుకున్నారు. వైసీపీకి కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయపార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ వైసీపీ మాత్రం రప్పా రప్పా చేస్తాం, 2029లో విధ్వంసం చూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అందుకే ఆ పార్టీ పేరు గొడ్డలి పార్టీగా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఆ పార్టీకి లేదు అని “ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, కలెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.